జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 6-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8





## ప్రజల భద్రత,నేరాల నియంత్రణ లక్ష్యం : డి.ఎస్.పి

- పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్-అంబేద్కర్ నగర్‌లో ప్రతి ఇంటి తనిఖీ

- 51 వాహనాలు సీజ్-100 మంది పోలీస్ సిబ్బందితో విస్తృత తనిఖీలు

3



**చింతపల్లి జులై 05(ప్రజాజ్యోతి):**
రెండు ఏండ్లుగా స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధి నోచుకోక అస్తవ్యస్తంగా మారాయి.ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన స్థానిక ఎన్నికలు జరిగాయి.ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారా? లేక పబ్బం గడుపుతున్నారా?ఇప్పుడు ఇదే గ్రామాల ప్రజల్లో మెదులుతున్న ప్రశ్న.ఎన్నికల ముందు నిత్యం గ్రామంలో ఉండి గ్రామ సమస్యలతో పాటు ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని నాడు అభ్యర్థులు ఓటర్లను మభ్యపెట్టి గెలిచి ఇప్పుడు పట్నంలో ఉంటూ చుట్టం చూపుగా వచ్చి పోతున్నారని ప్రచారం జరుగుతోంది.కొన్ని గ్రామాల్లో మాత్రం సర్పంచులు ఉన్న వారి పార్టీలో పని చేసిన కార్యకర్తలనే పనులు చేస్తున్నారని గ్రామస్తులను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

మిగతా 2లో...




# పదవులు గ్రామాల్లో
# సర్పంచ్‌లు పట్టణాల్లో

## విద్యాశాఖలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం

- ఎంఎల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 05(ప్రజాజ్యోతి):**
ఉపాధ్యాయులకు త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని ఉపాధ్యాయ ఎంఎల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ తూము శ్రీనివాస్ రావు ఉద్యోగ విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథి గా హాజరై ప్రసంగించారు.ఇటీవల ముఖ్యమంత్రి,అధికారులతో సర్వీస్ రూల్స్ విషయమై చర్చించామన్నారు,సర్వీస్ రూల్స్ లేకపోడంతో..

మిగతా 3లో...




## "యూరియా యాప్.. రైతులకు అవస్థలు"

**భూదాన్ పోచంపల్లి, జూలై 5 (ప్రజాజ్యోతి):**
వానాకాలం సాగు పనులు జోరుగా సాగుతున్న తరుణంలో యూరియా ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

5లో..



# అర్హులైన వారు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి



మునగాల, జూలై 5 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని చేయూత పింఛన్‌కు అర్హత కలిగిన వారు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు కోరారు.దరఖాస్తు చేసుకునే వారు కుల ధృవీకరణ పత్రం (క్యాస్ట్ సర్టిఫికేట్), ఆదాయ ధృవీకరణ పత్రం (ఇన్‌కమ్ సర్టిఫికేట్), ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్‌కు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



నడిగూడెం, జూలై 5 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 వ సంవత్సరం లో విద్య ను అభ్యసించిన టువంటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి రోజుల్లో విద్యను బోధించిన గురువులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రభించారు.తదనంతరం గురువు లకు శాల్వాలు కప్పి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. తదుపరి కార్యక్రమం వారి పాత అనుభవాలు స్కూల్ రోజుల్లో జరిగిన సంఘటనలు విద్యను అభ్యసించిన గురువులు మధ్య జరిగిన జ్ఞాపకాలు గుర్తు చేసుకొ న్నారు.బాగా చదువుకొని కొలువులు సాధించిన విద్యా ర్థులను అభినందించారు.కార్యక్రమాన్ని ముగించారు.

# అయ్యప్ప ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన ప్రారంభోత్సవం





కోదాడ టౌన్,జూలై 05 (ప్రజా జ్యోతి): కోదాడ,పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డు లో ఆదివారం రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో ఉండేలా ప్రొప్రైటర్ వేనేపల్లి రవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్‌ను మాజీ ఎమ్మెల్యే చందర్రావు, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు,పురుగు మందులు సరసమైన ధరలకు అందించాలని షాప్ నిర్వాహకులు వేనేపల్లి రవికి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, ముడియాల భరత్ రెడ్డి,ఫెర్టిలైజర్ డీలర్స్, ప్రజాప్రతినిధులు,రైతులు పలువురు పాల్గొన్నారు.

# పదవులు పల్లెల్లో... సర్పంచులు పట్నంలో- అభివృద్ధి బాటేది..సర్పంచుల జాడేది







చింతపల్లి జూలై 05(ప్రజాజ్యోతి): రెండు ఏండ్లుగా స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధి నోచుకోక అస్తవ్యస్తంగా మారాయి.ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన స్థానిక ఎన్నికలు జరిగాయి.ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారా? లేక పబ్బం గడుపుతున్నారా?ఇప్పుడు ఇదే గ్రామాల ప్రజల్లో మెదులుతున్న ప్రశ్న.ఎన్నికల ముందు నిత్యం గ్రామంలో ఉండి గ్రామ సమస్యలతో పాటు ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని నాడు అభ్యర్థులు ఓటర్లను మభ్యపెట్టి గెలిచి ఇప్పుడు పట్నంలో ఉంటూ చుట్టం చూపుగా వచ్చి పోతున్నారని ప్రచారం జరుగుతోంది.కొన్ని గ్రామాల్లో మాత్రం సర్పంచులు ఉన్న వారి పార్టీలో పని చేసిన కార్యకర్తలనే పనులు చేస్తున్నారని గ్రామస్తులను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.చింతపల్లిమండలంలో36గ్రామపంచాయతీ లు ఉండగా అందులో సగానికిపైగా హైదరాబాద్ లో స్థిరపడిన సర్పంచులే ఎక్కువున్నారు.ఇందులో ఒక్కరిద్దరు మినహాస్తే మిగతా సర్పంచులు మాత్రం మాసానికి ఒక్కటి రెండుసార్లు మాత్రమే గ్రామంవైపు వస్తున్నారని వినికిడి.స్థానికంగా ఉన్న కొంతమంది సర్పంచులు మాత్రం అభివృద్ధి చేయాలని పట్టుదల ఉన్న గ్రామపంచాయతీలో నిధులు లేక పనులు ఏమి చేయలేక అయోమయంలో పడ్డారు.చేసేది ఏమిలేక పారిశుద్ధ్య కార్మికులతో రోడ్లను శుభ్రం చేస్తూ అక్కడక్కడ పారిశుద్ధ్య పనులు చేయిస్తూ కాలం గడుపుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉండే సర్పంచులను గెలిపించుకొని ఉంటే గ్రామాల్లో కొంతమేర్కెనా సమస్యలు పరిష్కరించేవారని కొన్ని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి పంచాయతీకి15వ ఆర్థిక సంగం కింద కేంద్ర ప్రభుత్వం నిధులను రెండు విడతలుగా విడుదల చేసిన విషయం అందరికి తెలిసిందే. వచ్చిన నిధులను మాత్రం గత రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న నిధులు మాత్రమే అని నూతనంగా గెలిచిన సర్పంచుల నిధులు కాకపోవడంతో పాత బకాయిలకె సరిపోయినట్లు సమాచారం.వచ్చిన నిధులు మాత్రం స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు చేసిన ఖర్చులకు, పంచాయితీలో పని చేసే కార్మికుల జీతాలకే సరిపోయినట్లు తెలుస్తోంది.ఇక 15వ ఆర్థిక సంగం నుండి వచ్చిన నిదుళ్లో ఏమైనా మిగిలి ఉంటే చిన్నచితకా పనులు చేయిస్తున్నారు.ఇక గ్రామాలు పూర్తిగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచు స్థానికంగా ఉండాలని ప్రజలు అంటున్నారు.గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు వీటికోసం ఖర్చు చేశారన్న విషయంపై మరో కథనంలో

# నిరుపేదలకు తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-వాణి హాస్పిటల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**





కోదాడ టౌన్, జూలై 05 (ప్రజా జ్యోతి): కోదాడ వాణి హాస్పిటల్ యాజమాన్యం తక్కువ ఫీజుతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వాణి హాస్పిటల్ లో చిన్నపిల్లల విభాగాం సేవలను వైద్యులు కంభంపాటి వంశీకృష్ణ నాగరవు ప్రణీత జాస్తి సుబ్బారావు లతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..దిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి వాణి హాస్పిటల్ ఎంతో ఉపయోగకరం అన్నారు. కోదాడ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనీ ముఖ్యంగా నిరుపేదలకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని దాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.వైద్యులు వ్యాపార పరంగా కాకుండా సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు. వాణి హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కోదాడ ప్రాంతంలో ఉన్న ప్రజలు దూర ప్రాంతాలకు చిన్నపిల్లల వైద్యుల వద్దకు వెళ్లకుండా వాణి హాస్పిటల్ లోనే చూపించుకోవచ్చు అని తెలిపారు. దీనివలన సమయం డబ్బు ,ఆదాయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డాక్టర్ కంభంపాటి గురవయ్య విజయ వాణి, డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి, గట్ల కోటేశ్వరరావు, పంది తిరుపతయ్య, కోదాడ పట్టణంలో ఉన్న హాస్పటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.


# సీతల పండుగను సెలవుదినంగా ప్రకటించాలి

**సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 05(ప్రజాజ్యోతి): బంజారుల సాంప్రదాయ పండుగ శీత్ల పండుగను జూలై 7 న పెద్ద పూసల కార్తీ మొదటి మంగళవారం అందరూ యావత్ గిరిజన బంజారా సోదరి సోదరులు ఇట్టి పండుగను ఒకేరోజు జరుపుకొని జాతి ఐక్యతను చాటాలని కోరారు,ప్రాచీన కాలం నుండి పశు సంపద బాగుండాలని,పాడిపంటలు బాగా పండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకొని బంజారులు సాంప్రదాయంగా నిర్వహించే మొదటి పండుగ శీత్ల అని అన్నారు.ఈ పండుగను ప్రభుత్వం గుర్తించి సెలవు దినముగా ప్రకటించాలని అలాగే ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శీత్ల పండుగను ప్రత్యేక గుర్తింపు తేవాలని ప్రతి తాండలో లంబాడి గిరిజన సోదరులు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనుబత్తుల వేణు




**కోదాడ టౌన్, జూలై 05 (ప్రజా జ్యోతి):** తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కోదాడకు చెందిన అనుబత్తుల వేణు నియమితులయ్యారు. చౌటుప్పల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సహకార సభ్యుల సమావేశంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై వేణుకు నియామక పత్రాన్ని అందజేశారు. కోదాడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గొర్రె రాజేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాపోలు వీరమోహన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి, ఐక్యతకు కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కొంగరి నరసింహారావు, రుద్ర నాగలక్ష్మి మరియు సంఘ ప్రతినిధులు, సహకార సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన

### -కీసర సంతోష్ రెడ్డి



**మోతె జూలై 5 ( ప్రజా జ్యోతి ):** మోతె మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నామవరం గ్రామానికి చెందిన కీసర సంతోష్ రెడ్డి రెండుసార్లు ఎన్నికై ప్రస్తుత అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి పని విధానాన్ని రాజకీయ చతురతను గుర్తించి మూడోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.... తనపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నల్ల బాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కోదాడ శాసన సభ్యురాలు నలమాత ఉత్తమ్ పద్మావతి రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## నేషనల్ అథ్లెటిక్స్‌కు ఎంపికైన భోగరాజు హరినాథ్‌కు చిరు సన్మానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 05(ప్రజాజ్యోతి):** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబర్చి నేషనల్ స్థాయికి ఎంపికైన దోసపాడు గ్రామానికి చెందిన భోగరాజు హరినాథ్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు శేనగాని రాంబాబు గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. భోగరాజు హరినాథ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్,గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్‌కే సాజిత్ ఖాన్,ఎస్‌బీ కానిస్టేబుల్ రమేష్ గౌడ్,ఏఆర్ కానిస్టేబుల్ కొమ్మానబోయిన గోపి,పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే అబ్బాస్ బాయ్,పేర్ల గిరి యాదవ్,సాధనాల ఉపేందర్,తరాల కిరీటి యాదవ్,రానపంగు బ్రమ్మంజాటోత్ తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం


### -ఎంఎల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 05(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయులకు త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని ఉపాధ్యాయ ఎంఎల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ తూము శ్రీనివాస్ రావు ఉద్యోగ విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిధి గా హాజరై ప్రసంగించారు. ఇటీవల ముఖ్యమంత్రి,అధికారులతో సర్వీస్ రూల్స్ విషయమై చర్చించామన్నారు,సర్వీస్ రూల్స్ లేకపోవడంతో విద్యా శాఖలో పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని,దీని ద్వారా విద్యా ప్రమాణాలు కుంటు పడుతున్నాయన్నారు. డిప్యూటీ డీఈవో,డైట్ లెక్చరర్స్,మండల విద్యాశాఖ అధికారులు,తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. లోకల్ బాడీలు అనగా జిల్లా,మండల పరిషత్ ఎన్నికలు పూర్తి కాగానే సర్వీస్ రూల్స్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. అదేవిధంగా త్రివేణి కన్వెన్షన్ హాల్ లో జరిగిన సూరేపల్లి స్వరూపారాణి గారి ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరై సన్మానించారు. ఈ సమావేశంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ కొల్లు మధుసూదన్ రావు ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్,సభాధ్యక్షులు శ్రీ దేవరశెట్టి జనార్ధన్,ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తీగల నరేష్,క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ బొల్లికొండ కోటయ్య,క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి శివశంకర్,పత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండుగుల యల్లయ్య,సుంకర లింగమూర్తి,జమాల్ షరీఫ్ నెమ్మాని వెంకటేశ్వర్లు గిరిప్రసాద్ గిరి ప్రసాద్ గంజి శంకర్,ఎల్లు వెంకట్ రెడ్డి రమేష్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ మండల అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్,షేక్ బషీర్,సంధ్యాల వినోద్,పుల్లెందుల సైదులు,ప్రధాన కార్యదర్శులు నల్ల శ్రీనివాస్,పొదిల రవీందర్,జలగం పురుషోత్తం,పీఆర్టీయూ రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఆదర్శంగా నిలిచే దాంపత్య జీవితం గడపాలి

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 05(ప్రజాజ్యోతి):** వివాహం అనేది రెండు మనసులను,రెండు కుటుంబాలను ఏకం చేసే పవిత్ర బంధమని,నూతన దంపతులు పరస్పర ప్రేమ,విశ్వాసం,అవగాహనతో ఆదర్శవంతమైన దాంపత్య జీవితాన్ని గడుపుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆకాంక్షించారు. సూర్యాపేట పట్టణంలోని రవి మహల్‌లో ఆదివారం జరిగిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్--లీల దంపతుల కుమార్తె గౌతమి,గణేష్ చక్రవర్తిల వివాహ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ,జీవితంలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ,పెద్దలను గౌరవిస్తూ,కుటుంబ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రేమ,ఆప్యాయత,పరస్పర సహకారమే దాంపత్య జీవితానికి బలమైన పునాదులని పేర్కొన్నారు. అనంతరం వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి,వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం,సుఖసంతోషాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ ఛైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి పలువురు న్యాయవాదులు,ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,అధికారులు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ప్రజల భద్రత,నేరాల నియంత్రణ లక్ష్యం : డి.ఎస్.పి

### - పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్-అంబేద్కర్ నగర్‌లో ప్రతి ఇంటి తనిఖీ

### - 51 వాహనాలు సీజ్-100 మంది పోలీస్ సిబ్బందితో విస్తృత తనిఖీలు



**హుజూర్ నగర్, జూలై 5 (ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, నేరాల నివారణ లక్ష్యంగా హుజూర్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో, సిఐ చరమంద రాజు, ఎస్సై నరేష్ 100 మంది పోలీసు అధికారుల నేతృత్వంలో ఉదయం 4 గంటల నుంచి ఈ ఆపరేషన్ చేపట్టారు. కాలనీలోని ప్రతి ఇంటిని, వాహనాలను, అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 51 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 42 మోటార్ సైకిళ్లు, 8 ఆటోలు, 1 టాటా ఏస్ వాహనం ఉన్నాయి. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, నేరాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం కోసం ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గుర్తింపు లేని వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వొద్దని, కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కాలనీలోకి రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది

**-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చందూరు, జులై,05(ప్రజా జ్యోతి):** చందూర్ మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన గందూరి నగేష్ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చందూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ సందర్భంగా గందూరి నగేష్ దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక



వాసు కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకం

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో**





**కోదాడ టౌన్,జులై 05 ( ప్రజా జ్యోతి):** కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల సమక్షంలో బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, శాంతి హోమాలు నిర్వహిస్తూ వరుణదేవుడి కరుణతో సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయ రంగం సుభిక్షంగా ఉండాలని భక్తులు, సంఘ సభ్యులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించగా, గ్రామ శాంతి, ప్రజల సౌభాగ్యం, పాడి పంటల అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక సంకల్పం తీసుకున్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న వర్షాభావ పరిస్థితులు తొలగి, రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కోదాడ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక కౌన్సిలర్లు గంధం బాలేంద్ర పాండు, ఏసుపాదం, పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, పందిరి రఘువర ప్రసాద్, పందిరి సత్యనారాయణతో పాటు అర్చక బృందం, భక్తులు పాల్గొని అమ్మవారి కృప కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఐక్యత, భక్తిభావం మరింత పెంపొందిందని పాల్గొన్న వారు తెలిపారు.



# నాగారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి అభినందనలు వెల్లువ

**- ఫణిగిరి నాయకులు,కార్యకర్తలు, మర్యాదపూర్వకంగా భేటీ**

**నాగారం జులై 05 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మండల అధ్యక్షుల నియామకాలలో భాగంగా నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కన్నెబోయిన వెంకట బిక్షంను ఆదివారం పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయ కులు శాలువా కప్పి శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంకట బిక్షం నాయకత్వంలో నాగారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుం టూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అనం తరం వెంకట బిక్షం మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేం దుకు అంకితభావంతో పనిచేస్తాన న్నారు. మండలంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ భాను ప్రకాష్, జంపాల రవి, మందుల వెంకన్న, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ ఆదర్శ రజక సంఘం నూతన అధ్యక్షుడిగా పైళ్ల ప్రశాంత్



**ఆత్మకూర్ (ఎం) జూలై 5(ప్రజా జ్యోతి):** ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఆదర్శ రజక సంఘం నూతన కమిటీని ఆదివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రజక సంఘం అధ్యక్షుడిగా పైళ్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి నరేష్, ఉపాధ్యక్షులుగా పోతుగంటి ఉప్పలయ్య, ఎలిమినేటి పుల్లయ్య, కోశాధికారిగా వెలిమకన్నె ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా వెలిమకన్నె స్వామిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు ఎలిమినేటి మురళితో పాటు సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈటూరులో బతుకమ్మ ఘాట్ పనులకు శంకుస్థాపన

**- గ్రామాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నాం**

**- సర్పంచ్ వంగూరి దామోదర్**



**నాగారం జూలై 05 ప్రజా జ్యోతి:** నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు ఆదివారం గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా ఘాట్ నిర్మాణాన్ని నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగయ్య, వార్డ్ మెంబర్స్,కాంగ్రెస్ నాయకులు గంట సోమిరెడ్డి, వెంకన్న, నరసింహ, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నూతన గృహప్రవేశం

**భూదాన్ పోచంపల్లి, జూలై 05 (ప్రజాజ్యోతి):**



మండలం జలాల్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పున్న లావణ్య--నరేష్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ హాజరై నూతన గృహంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని గృహ యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జలాల్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ్ల మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పాలకూర్ల ఆగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శాపాక భిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, వద్దేపల్లి విష్ణు, శాపాక శంకర్, కేసారం నరేందర్ రెడ్డి, బైరు శివాజీ గౌడ్, శాపాక శ్యామ్, కేసారం శ్రీకాంత్ రెడ్డి, గుండ్ల శ్రీరాములు ముదిరాజ్, పాలకూర్ల ఉపేందర్ గౌడ్‌తో పాటు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# "యూరియా యాప్.. రైతులకు అవస్థలు"

భూదాన్ పోచంపల్లి, జూలై 5 (ప్రజాజ్యోతి):




వానాకాలం సాగు పనులు జోరుగా సాగుతున్న తరుణంలో యూరియా ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ఆధారిత బుకింగ్ విధానం రైతులకు సౌకర్యంగా మారాల్సి ఉండగా, ప్రస్తుతం అది అనేక ప్రాంతాల్లో రైతుల ఆందోళనకు కారణమవుతోంది.ప్రస్తుతం యూరియా బుకింగ్‌కు రోజుకు కేవలం రెండు సమయాలు మాత్రమే కేటాయించారు. ఉదయం 6 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు యాప్‌లో బుకింగ్ అవకాశం కల్పిస్తున్నారు. ఈ రెండు సమయాల్లో వేలాది మంది రైతులు ఒకేసారి యాప్‌లోకి ప్రవేశించడంతో సర్వర్‌పై ఒత్తిడి పెరిగి బుకింగ్ ప్రక్రియ మందగిస్తోంది. చాలా మంది రైతులు గంటల తరబడి మొబైల్ ఫోన్లను చేతిలో పట్టుకుని ఎదురు చూసినా, చివరకు "స్టాక్ లేదు" అనే సందేశమాత్రమేకనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ పనులను పక్కనబెట్టి బుకింగ్ కోసం సమయం కేటాయించినా ఫలితం లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్యలు, స్మార్ట్‌ఫోన్ వినియోగంలో అవగాహన లేకపోవడం, యాప్ సాంకేతిక లోపాలు కూడా రైతులకు మరిన్ని ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కొందరు రైతులు బుకింగ్ కోసం ఇతరుల సహాయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.యాప్‌లో స్టాక్ అందుబాటులోకి వచ్చిన కొద్ది నిమిషాల్లోనే బుకింగ్ పూర్తవుతుండటంతో నిజంగా అవసరమైన రైతులకు యూరియా దక్కడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎరువులు సకాలంలో అందకపోతే వరి పంట ఎదుగుదలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.యాప్ బుకింగ్ సమయాలను పెంచడంతో పాటు, ప్రతి రైతుకు పారదర్శకంగా యూరియా కేటాయించే విధానాన్ని అమలు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ద్వారా కూడా సులభంగా యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వానాకాలం సాగు కీలక దశలో ఉన్నందున యూరియా కొరత, బుకింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కాసర్ల కోటేశ్వరరావు**



మునగాల, జూలై 05 (ప్రజా జ్యోతి): మున్నూరు కాపులు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు అన్నారు.ఇటీవల మండల కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూర్వకాలం నుంచే కుల సంఘాలు సమాజంలో కీలక పాత్ర పోషించాయని, కులానికి సంబంధించిన సమస్యలను కుల పెద్దల ఆధ్వర్యంలో పరిష్కరించే సంప్రదాయం ఉండేదని పేర్కొన్నారు. తమ హక్కుల సాధన కోసం కుల సంఘాల ఏర్పాటు ఎంతో అవసరమని ఆయన అన్నారు.వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుల సంఘం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తాటికొండ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, సంఘ గ్రామ అధ్యక్షుడు తాటికొండ సురేష్, సంఘ పెద్దలు శాఖముడి అప్పారావు, కాసర్ల రంగారావు, గుంటుపల్లి శ్రీనివాస్, పరమాత్ముల సత్యనారాయణ, దండి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# యూరియా యాప్ ను తక్షణమే రద్దు చేయాలి

**-ప్రజా పోరాటాల ద్వారానే పేద ప్రజల సమస్యల పరిష్కారం**

**-యువతను, రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలు- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**




మర్రిగూడ, జూలై 05(ప్రజాజ్యోతి ): దేశంలో ఎక్కడా లేని విధంగా యూరియా యాప్ ను తీసుకొచ్చి రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని తక్షణమే ఈ యాప్‌ను రద్దు చేయాలని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మర్రిగూడ మండలం కుదాబక్షిపల్లి గ్రామంలో జూలై 5న సిపిఐ గ్రామ శాఖ సమావేశం ఎర్రజాల సుజాత అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ప్రజా పోరాటాల ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు.నాటి నుండి నేటి వరకు ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమేనని గుర్తుచేశారు. నాయకులు నిబద్ధతతో గ్రామాల్లో పనిచేసి ప్రజల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు.

**యువతను, రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, పేద ప్రజల హక్కులను హరించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని కేంద్రం విస్మరించిందని, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతను మభ్యపెట్టడానికి కులం, మతం పేరుతో దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, బి. సురేష్, సిపిఐ గ్రామ శాఖ ప్రతినిధులు మేతరి యాదయ్య,ఇస్కిల మహేందర్, సత్యం, పున్నం లక్ష్మయ్య,ఎర్రజాల మహేందర్, యాట గిరి, పొట్ట అశోక్, ఈశ్వర్,ఐతగొని వెంకటయ్య,ఐతగోని సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగ

**-హుజూర్ నగర్ లో వంగవీటి రంగా జయంతి వేడుకలు**

**-పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు**






హుజూర్ నగర్ జూలై 05 ( ప్రజా జ్యోతి): దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా అని తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, హుజూర్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గెల్లి రవి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాసు అన్నారు. శనివారం రాత్రి హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందపురంలో 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ 79 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా దొంగర వెంకటేశ్వర్లు మరియు తన్నీరు మల్లికార్జున రావు, గలి రవి, గూడెపు శ్రీనివాసు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుండి ఆదుకున్నాడని కొనియాడారు. రంగా ఎదుగుదలను చూసి ఓర్వలేక రాజకీయ ప్రత్యర్థులు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడ నగరంలో నిరాహార దీక్ష చేస్తున్న రంగాను అప్పటి టిడిపి ప్రభుత్వం అతి కిరాతకంగా హత్య చేయించిందని ఆవేదన చెందారు. ఉమ్మడి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడి గూడు లేని నిరుపేదలకు, కార్మిక వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారని అన్నారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న అప్పటి టిడిపి ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడిన గొప్ప నాయకుడు అన్నారు.వంగవీటి రంగా ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు.రంగా జీవించినంత కాలం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పని చేశారని పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం కోటమ్మ, గొట్టిముక్కల రాములు, శీరం శెట్టి గోపి, దేవిశెట్టి వేణు, బండారు శ్రీనివాసు, కె. పవన్ కళ్యాణ్, తోకల ఉదయ్, ధూళిపాల ఉదయ్, గట్టు యశ్వంత్, తోట వినయ్, సత్యనారాయణ, వెంకట నరసమ్మ, వీరబాబు, మన్నెం పెద్ద నాగేశ్వరరావు, వీరాంజనేయులు, పద్మ, రామ్ శెట్టి సుబ్బారావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, భాగ్యమ్మ, వనమాల, మల్లేశ్వరి, గోవిందమ్మ, పద్మ,సుభద్ర, రవి, వెంకట నరసమ్మ, నవ్య, కావ్య, సర్వయ్య, బజార్ గోవిందు, ఇందిరమ్మ,స్వాతి, పాల్గొన్నారు.

# లారీ ఢీ...వ్యక్తికి తీవ్ర గాయాలు



హుజూర్ నగర్ జూలై 05 (ప్రజా జ్యోతి): లారీ బైక్ ఢీ కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయలైన ఘటన హుజూర్ నగర్ లో చోటుచేసుకుంది. ఎస్సై చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన ముల్లంగి నరసింహారావు హుజూర్ నగర్ నుండి మేళ్లచెరువు వెళ్లే రోడ్డులో కందిబండ గ్రామానికి వెళుతుండగా హుజూర్ నగర్ పట్టణ శివారులోని నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీకి చెందిన లారీ ఆఫీస్ సమీపంలో మేళ్లచెరువు నుండి హుజూర్ నగర్ వైపు వస్తున్న లారీని ద్విచక్ర వాహనంపై వెళుతున్న నరసింహారావు ఢీకొట్టాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమీపంలో ఉన్న స్థానికులు 108 ద్వారా హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి కోయగూడెం ,పంచాయతీలో సీసీ రోడ్లు

### నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ లింగా నాయక్



బయ్యారం,జులై 5. ప్రజా జ్యోతి

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోయగూడెం గ్రామ అభివృద్ధికి మంజూరైనా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.9 లక్షల నిధులతో పంచాయతీ సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ లింగా నాయక్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగా నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని,గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకి,సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంది రాంబాబు,బానోత్ స్వామి,వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి జ్ఞాపకాలకు మానవతా నివాళి..

### శీను కుటుంబానికి చేయూత అందించిన సహపాఠులు



**డోర్నకల్ జులై 5 ప్రజా జ్యోతి:**
కలిసి చదివిన రోజుల అనుబంధం కాలగర్భంలో కలిసిపోలేదని, నిజమైన స్నేహం ఆపదలోనే తన గొప్పదనాన్ని చాటుకుంటుందని 2006--2007 విద్యా సంవత్సరానికి చెందిన పదోతరగతి మిత్రబృందం నిరూపించింది. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన తమ ఆత్మీయ సహపాఠి ఏరసంగి శీను ఇటీవల అకాల మరణం చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన మిత్రులు, ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు మిత్రబృందం స్వచ్ఛందంగా విరాళాలు సేకరించగా, అంబటి నరేష్, తేలూరి నవీన్, మంద ప్రకాష్, పోన్నం సైదులు, కొలిపాక జనార్దన్, వరికుప్పల శేఖర్, మద్ది లచ్చిరెడ్డి, ఎస్కే మదార్ సాహెబ్, పందిరి నాగేందర్, జరుపుల రవీందర్, కొలిపాక సాంబశివరావు, సంతోష్, జల్లా వెంకటేష్, నూకల భరత్, బారీ నరేష్, కొలిపాక శ్రీనాథ్, భూక్యా సురేష్, జమల్ భయ్యా, మహేష్, సుమాన్ తలా రూ.500 చొప్పున అందించి మొత్తం రూ.11,200 సమకూర్చారు. ఆదివారం మిత్రబృందం సభ్యులు శీను నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సేకరించిన రూ.11,200 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైనప్పుడు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, "ఏరసంగి శీను మృతి మా అందరికీ తీరని లోటు. అతను లేనప్పటికీ అతని జ్ఞాపకాలు, అతనితో ఉన్న స్నేహబంధం ఎప్పటికీ చెరిగిపోవు. అతని కుటుంబం ఎలాంటి కష్టాల్లో ఉన్నా మా వంతు అండగా నిలుస్తాం" అని భావోద్వేగంతో తెలిపారు. మిత్రబృందం చేపట్టిన ఈ మానవతా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, స్నేహానికి, సామాజిక బాధ్యతకు ఇది ఆదర్శప్రాయమైన ఉదాహరణగా కొనియాడారు.

## ఉట్కూరి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కేసముద్రం,జూలై 05(ప్రజాజ్యోతి):**



కేసముద్రం మున్సిపాలిటీలోని విలేజ్ కేసముద్రం కు చెందిన ఉట్కూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు కేసముద్రం విలేజ్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం తరపున రూ.10,000, సంఘ సభ్యులు తమ వంతు సహాయంగా రూ.29,000 అందించడంతో మొత్తం రూ.39,000లను కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ గౌడ సంఘం అధ్యక్షుడు రడం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కదిర శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి పెద్దగోని సురేందర్ గౌడ్ లు పాల్గొన్నారు. అదేవిధంగా సంఘ సభ్యులు రడం వెంకన్న,రడం చిన్న వెంకన్న,చిర్ర యాకాంతం గౌడ్,ఉట్కూరి అశోక్ గౌడ్,కొత్త శ్రీనివాస్ గౌడ్, చింతనూరి సతీష్ గౌడ్, దొనికల రాజు,కదిర చక్రపాణి,రడం నారాయణ,రడం రామచంద్రు,ఉట్కూరి రాజు,సుదగాని సతీష్ గౌడ్,అబ్బగోని యాకయ్య,బైరు వెంకన్న, ఉట్కూరి రవిశంకర్,కదిర సోమయ్య తదితరులు పాల్గొని ఉట్కూరి శ్రీనివాస్ కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## సీత్లా భవానీ పండుగను ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి



**బయ్యారం జులై 5 ప్రజాజ్యోతి**

గిరిజనులంతా సీత్లా పండుగను ఒకేరోజు జరుపుకోవాలని అలా జరుపుకుంటే ప్రభుత్వం ఆ రోజును సెలవుదినంగా ప్రకటించే అవకాశం ఉంటుందని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ అన్నారు.సమస్త ప్రాణకోటికి అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని పెద్ద పుష్యాల కార్తె మొదటి మంగళవారం రోజు జులై 7న ఒకేసారి రాష్ట్రం మొత్తం సీత్లా పండుగ జరుపుకోవాలని,జాతి ఐక్యతను చాటి చెప్పాలని,సీత్లా పండుగ ప్రకృతిని ఆరాధించే సాంప్రదాయ పండుగ సీత్లా లంబాడి గిరిజనుల దేవత అన్నారు.అభివృద్ధి ఆరోగ్యం తండా సౌభాగ్యం కోసం సీత్లా యాడిని పూజ చేయడం మా లంబాడీల ఆనవాయితీ కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జులై 7 తేది సెలవు దినం ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## స్వేరోస్ కోదాడ టౌన్ అధ్యక్షుడిగా కర్ల శివాజీ



**కోదాడ టౌన్, జూలై 05 ( ప్రజా జ్యోతి):**
స్వేరోస్ నెట్వర్క్ కోదాడ టౌన్ అధ్యక్షుడిగా కర్ల రాజేష్ ఎన్నికైనట్లు స్వేరోస్ రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్ తెలిపారు.. స్థానిక ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వేరోస్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్ నెట్వర్క్ ను విస్తరించే ఉద్దేశంలో భాగంగా నేడు స్వేరోస్ కోదాడ టౌన్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, అక్షరం ఆర్థికం ఆరోగ్యం ఆత్మగౌరవం అనే నినాదంతో ఏర్పడిన స్వేరోస్ నెట్వర్క్ ప్రతి పేదవాడి గడపకు వీటిని చేర్చాలని ఉద్దేశంతో పని చేస్తుందని కోదాడ టౌన్ లోని ప్రతి గడపకు ఈ నినాదాన్ని తీసుకెళ్లే బాధ్యతను టౌన్ కమిటీ అధ్యక్షుడు తీసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా కర్ల రాజేష్ మాట్లాడుతూ తనను టౌన్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ స్వేరో చెడపంగు రవికుమార్, వీరస్వామి, గౌరీనాథ్ రోహిత్ వంశీ నీలేష్ సిద్దు రాజా కమాన్ అవినాష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టులో భక్తుల అవసరాలు తీర్చండి మహాప్రభు

**నార్కట్ పల్లి, జులై 5 (ప్రజా జ్యోతి):**



మండలంలోనిచెరువుగట్టు గుట్ట కింద ఉన్న పార్వతమ్మ గుడి దగ్గరలో ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రజలు బాత్రూంలో స్నానం గురించి ప్రజల అక్కడికెళ్తే ఎక్కడ జారిపడతామని భయపడుతున్నారని ఎలాంటి సౌకర్యాలు లేక భక్తుల ఇబ్బంది చూడలేక నార్కెట్ పల్లి మండలం ఔరవాణి గ్రామం సీనియర్ సిటిజన్ ముప్పిడి మారయ్య అన్నారు .అనంతరం మాట్లాడుతూ కొంత మంది ప్రయాణికులు దోమల కాటుకు భయానికి తన సొంత వాహనం లోనే పండుకోవడం జరుగుతుందని మహిళల బాత్రూంలో ప్రజలు నిద్రించే స్థలంలో ఫ్యాన్ లేక ఇబ్బంది పడుతున్నారని భక్తులు కొరకు ఫ్యాన్ లేక ఇబ్బంది పడుతున్నారని. గుట్టపై కూడా ఎలాంటి సమస్యలు ఉన్నచోట అన్ని పరిశీలించి ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో రెండో శ్రీశైలం గా పేరున్న చెరువు గట్టును భక్తులకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పియాలని గుట్ట నా కార్యనిర్వాణా అధికారి. గుట్ట చైర్మన్ కు అతి త్వరలో వినతి పత్రం ఇవ్వడానికి సిద్ధమవుతున్న అని అన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌లో కీలక మార్పులు.

**బయ్యారం,,జులై 5. ప్రజా జ్యోతి**



రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు యూరియా బుకింగ్ కు సంబంధించి యాప్ లో ఆదివారం నుంచి కీలక మార్పులతో బుకింగ్ అమలులోకి వస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.యూరియా బుకింగ్ యాప్‌లో దశల వారీగా 2 ఎకరాల వరకు ఒకేసారి బుకింగ్.2 ఎకరాలకు పైగా నుండి 5 ఎకరాల వరకు 2 విడతలుగా బుకింగ్.5 ఎకరాలకు పైగా 3 విడతలుగా 40:30:30 నిష్పత్తిలో బుకింగ్ అమలు చెయ్యనున్నట్లు తెలిపారు.ప్రతి రెండు బుకింగ్‌ల మధ్య 20 రోజుల విరామం తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ మార్పులు ఆదివారం నుండి జరిగే అన్ని యూరియా బుకింగ్‌లకు అమలులో ఉంటాయన్నారు.మండలంలో యూరియా నిల్వల సమాచారం లభ్యత తెలుసుకోవడానికి,వాటిని బుకింగ్ చేసుకోవడానికి ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు మీ ఫోన్ లో ఉన్న ఫెర్టిలైజర్ యాప్ లో పరిశీలించలన్నారు.యూరియా సమాచారం కొరకు ఎవరి మీద ఆధార పడనక్కరలేదని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు.